# ఇత్రోవలె దేవుని ప్రజలను క్రమపర్చి అందరూ పరిచర్య చేసేలా చూడాలి

## ఇతర పెద్దలతో మరియు కాపరులతో బాధ్యతలు పంచుకొండి

పిల్లలకు బోధించేవారు L1b పాఠం చదివి అధ్యయనం చేయాలి

**ప్రార్థన :** "ప్రియమైన దేవా, యిత్రో మోషేకు సలహాఇచ్చి నడిపించినట్టుగా మా సంఘాలలో వివిధ పరిచర్యలను నిర్వహించడానికి మాకు సహాయం చేయండి."

ప్రస్తుతావసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

**1. మీ హృదయాన్ని మరియు మనసును దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి.**

**నిర్గ.కా.18వ అధ్యాయం** చదివి, ఇశ్రాయేలీయులలో చిన్నచిన్న బృందాలనేర్పరచడానికి దేవుడు మోషేకు మార్గదర్శకుడైన ఇత్రోను ఎలా వాడుకొన్నాడో కనుక్కోండి.

- మోషే ఇత్రోను ఏ విధంగా కలుసుకొన్నాడో ఒకవేళ మీరు ఇంతవరకూ చదవకపోతే దయచేసి ఇప్పుడు చదవండి.
- ప్రతి ఇశ్రాయేలు కుటుంబం ఒక ఆత్మీయకాపరినుండి నడిపింపును పొందేలా మోషే ఏ విధంగా ఏర్పాటు చేశాడో చూడండి.
- ఒక్కొక్క గుంపులో ఒక కాపరి పర్యవేక్షణలో ఎంత మంది వ్యక్తులుండాలని ఇత్రో సూచించాడు?
- తన ప్రజలను పరిపాలించడానికి అవసరమైన నియయమాలను దేవుడు ఆ నాయకులకిచ్చాడు (నిర్గమ 19 &20 అధ్యాయములు)
- ఆ నియమాలు లేదా పది ఆజ్ఞల ఆధారంగా ఇవ్వబడిన ఆజ్ఞలు దేవునికి మరియు ఇశ్రాయేలీయులకు మధ్య ఒక ఒడంబడికగా లేదా నిబంధనగా ఉన్నాయి.
- ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన సనాతన ధర్మశాస్త్రం యొక్క సారాంశమే ఆ నియమాలు లేదా ఆజ్ఞలు. యూదులు వాటిని "తోరా" అని పిలిచేవారు.
- 10 మంది సభ్యులు గల బృందాలలో బోధన, శిక్షణ మరియు మార్గదర్శకత్వం లభించేది.
- ఒక కాపరి లేదా నాయకుడు తన పర్యవేక్షణలో ఉన్న కుటుంబాలన్నింటిని జాగ్రత్తగా నడిపించాలంటే పది కుటంబాలకన్నా ఎక్కువగా కుటుంబాలను సంభాళించడం కష్టసాధ్యమైన విషయం.
- పెద్ద పెద్ద గుంపుల నాయకులు న్యాయం, చట్టం మరియు పరిపాలనలను నిర్వహించేవారు.

1. మోషే, ఒక దీర్ఘ దర్శి. భవిష్యత్తులోకి చూడగల దూరదృష్టి గలవాడు దేవుడు చేయబోయే కార్యాలను గూర్చిన దర్శనం కలిగి అతడు తన శిష్యులను ఉత్తేజపర్చాడు.

దర్శనం



దేవుడు కొంతమంది నాయకులకు క్రొత్త ప్రదేశాలలో సంఘాలను ప్రారంభించే సామర్థ్యం ఇస్తాడు. ఈ సంఘాల కొరకు ప్రణాళికలు రచించి సంఖ్యలలో విస్తరించేలా చేయడంలో వారు కాపరులకు సహాయపడతారు.

2. యెహోషువ ఒక యోధుడు, మోషే దర్శనాన్ని అతడు అమలు చేశాడు. అతడు కొన్నిసార్లు సైన్యాన్ని కూడ వినియోగించాడు.


దృఢత్వం లేదా స్థిరత్వం



దేవుడు కొంత మంది నాయకులకు మంచి ధైర్యాన్ని ఇస్తాడు. తద్వారా ఎంత మంది వ్యతిరేకించినారు. ఆయనను సేవించడం కొనసాగిస్తారు. సహనంతో పట్టుదలతో పనిని కొనసాగించడానికి వారు ఇతరులను పురికొల్పుతారు.

3. అహరోను ఒక నిర్వాహకుడు. అతడు ప్రధాన యాజ కునిగా ఉంటూ ఇతర యాజకులు తమ సైన్యంలోవిధులు క్రమంగా నిర్వహించేలా చూశాడు.


సమగ్రత



ఒక పరిచర్యకు సంబంధించిన ప్రతి చిన్న విషయాన్ని కచ్చితం గానూ సరిగ్గానూ నిర్వహించగల సామర్థ్యం దేవుడు కొంత మంది నాయకులకిస్తాడు. దానివల్ల మిగిలిన వారికి పని సులభమౌతుంది.

4. బర్నబా, ఒక ప్రోత్సాహకుడు అతడు కనికరం గలవాడు. అందరు కలిసి మెలిసి ఐక్యంగా పని, చేయడానికి అతడు సహాయపడ్డాడు.

దయ



తన పరిచర్య సంతోషకరంగా చేయడానికి దేవుడు కొంత మంది నిర్వాహకులకు నైపుణ్యతనిస్తాడు. వారు ప్రజలను ఆదరించి, ధైర్యపరచి ప్రోత్సహిస్తారు. ప్రజల అవసరాలను గూర్చిన పరిచర్య చేయడంలో వారు సంతోషిస్తారు.

సమతుల్యతగల నాయకత్వం ప్రధానంగా నాలుగు బాధ్యతలను నిర్వర్తిస్తుంది. వాటికి నలుగురు నాయకులు మాదిరిగా ఉండడం మనం బైబిల్‌లో చూస్తాం.

- ఏదైనా ఒక పనిని నిర్వహించేటప్పుడు ఈ నాలుగు అంశాలలో మీరు దేనిని బాగా చేయగలరు? ఏ అంశాలలో మీకు సహాయం అవసరం?
- మంచి నాయకుడు లేదా మంచి నిర్వాహకుడు తనలో లేని ఆత్మవరాలుగల వ్యక్తులతో కలిసి పనిచేస్తాడు.
- ఈ నాలుగు అంశాలలో ప్రావీణ్యతగల వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. యేసు క్రీస్తు, దావీదు మరియు పౌలులలో ఈ నాలుగు అంశాలు చూస్తాం.

మంచి నిర్వాహకులు నాయకత్వ బాధ్యతలను కలిసి పంచుకొంటారు. యేసు ప్రభువు దావీదు మరియు పౌలు ఎప్పుడూ ఒంటరిగా పని చేయలేదు.

**ప్రారంభికులు :** క్రొత్త సంఘాలను, క్రొత్త కార్యాలను ప్రారంభిస్తారు. లేదా క్రొత్త ప్రదేశాలలో వారు దేవుని సేవను మొదలుపెడతారు.

- దర్శనం కలిగిన నాయకుడు దేవుడేం చేయబోతున్నాడో తన హృదయంలో గ్రహిస్తాడు మరియు ఆ దర్శనాన్ని ఇతరులతో పంచుకొంటాడు.
- వారు నెమ్మదిగా ప్రశాంతంగా నాయకులను తీర్చిదిద్దాలి. అంటే మోషే తనకు బదులుగాప్రజలతో బహిరంగంగా మాట్లాడే అవకాశం అహరోనుకు ఇచ్చినట్టుగా.
- అపొస్తలుల కార్యములు గ్రంథంలో వ్రాయబడినట్టుగా పేతురు మరియు ఇతరులు క్రొత్త సంఘాలను స్థాపించారు. గనుక వారు ప్రారంభకులు.
- దేవుడు తన సంఘం ఏంచేయాలని కోరుతున్నాడో దర్శనంగల నాయకునికి మోషేవలె తెలిసిఉంటుంది. ఒకవేళ అటువంటి దూరదృష్టి ఎవరికీ లేకపోతే కాపరులు సంఘాన్ని నడిపించలేరు. ఎందుంటే ఎక్కడికెళ్ళాలో వారికి తెలియదు. కేవలం బోధించడమనేది "నిర్వహణ" కాదు మరియు నాయకత్వం కాదు. అలాగే కేవలం నియమాలు ఆజ్ఞలు విధించడం కూడా ఏ ఫలితాన్ని ఇవ్వదు.

ప్రారంభకులు మొదలు పెట్టిన సేవను సంస్థలను **నిర్వాహకులు** కొనసాగిస్తారు.

- పౌలు ప్రారంభించిన సంఘాలకు అవసరమైన కాపరులను తయారుచేసి వారికి శిక్షణ నివ్వడం కొరకు తీతు క్రేతులో ఆగాడు (తీతు 1:5)
- దేవుడు ఒక సంఘం ఏం చేయాలని కోరుతాడో దానినే మంచి నిర్వాహకులు చేపడతారు మరియు కొనసాగిస్తారు. మనం యేసును గూర్చి, ప్రార్థనను గూర్చి, ఇచ్చుటను గూర్చి నడిపింపును గూర్చి, అవసరతలో ఉన్న వారికి

సేవచేయడం గూర్చి, సహవాసాన్ని పెంపొందించుకోవడం గూర్చి, కుటుంబాలను బలపర్చుకోవడం గూర్చి, సుగుణాలను పెంపొందించుకోవడం గూర్చి, ఆరాధనను గూర్చి, క్రొత్త సహవాసాలను స్థాపించడం గూర్చి, నాయకులకు శిక్షణ నివ్వడం గూర్చి మరియు మిషరీలను పంపిచడం గూర్చి మనం చెప్పాలి.

మీరు ఎవరు? ప్రారంభకులా? లేక నిర్వాహకులా? (అతి కొద్ది మంది ఈ రెండు పనులూ బాగా చేయగలరు)

నాయకులుగా ఉండాల్సిన విశ్వాసులను దర్శించి వారు సేవ ప్రారంభించేలా చూడండి. సరియైన నిర్వహణా విధానాన్ని ఒకవేళ నాయకులెవరైనా నేర్చుకోవల్సి ఉంటే ఈ అధ్యయనాలు వారితో కలిసి సమీక్షించండి.

**2. మీ తోటి పనివారితో సేవకులతో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి.**

మీ జతపనివారిని కలుసుకొని ఇత్రో మోషేకు చెప్పినట్టుగా ఒక క్రమపద్ధతితో కార్యాలను నిర్వహించమని చెప్పండి.

మంచి నిర్వహణ సామర్థ్యాన్ని, చెడు నిర్వహణతో పోల్చడానికి “తోడేళ్ళు” అనే ఆట ఆడండి. (కాని ఇది ఆరాధన సమయంలో ఆడవద్దు)

- పది మంది లేదా ఇంకా ఎక్కువ మంది గొర్రెలవలె ఉండాలి. వారు కదలకుండా ఒక వరుసలో నిల్చోవాలి.

  – ముగ్గురిని తోడేళ్ళుగాను ఒకరిని కాపరిగానూ నియమించాలి. వారు కదలవచ్చు.

  – మీరు “రెడీ” అని చెప్పగానే తోడేళ్ళు వెళ్ళి గొర్రెలను పట్టుకోవడానికి ప్రయత్నించాలి. తోడేళ్ళు గొర్రెనుముట్టుకోగానే గొర్రె క్రింద పడిపోవాలి.

  – ఒకవేళ కాపరి తోడేలును ముట్టుకుంటే అది పడిపోవాలి. ఈ విధంగా చాలా గొర్రెలు “చనిపోగానే” ఆటను ఆపండి.

- కాపరి తన గొర్రెలను చిన్నచిన్న గుంపులుగా ఏర్పరచి ఒక్కొక్క గుంపుకు ఒక నాయకున్ని నియమించి వాటిని సంరక్షించమని చెప్పాలి.
- మళ్ళీ ఆటను ప్రారంభిస్తూ “రెడీ” అని చెప్పండి. తోడేళ్ళు చనిపోయిన తర్వాత ఆటను ఆపండి.
- ఆ తర్వాత “ఒక గొర్రె విలువైందా లేక మానవ ఆత్మనా?” అని విశ్వాసులను అడగండి.
- ఇశ్రాయేలీయులను చిన్నచిన్న గుంపులుగా ఏర్పరచి ఒక్కొక్క గుంపుకు ఒక నాయకున్ని నియమించమని ఇత్రో మోషేకు ఎందుకు చెప్పాడో అడగండి.
- “చాలా మంది కాపరులు చిన్నచిన్న సహవాసాలను నడిపించడం మంచిదా లేక ఒకే పెద్ద సంఘాన్ని ఒక్కడే కాపరి నడిపించడం మంచిదా?” అని ప్రశ్నించండి. మనం చిన్నచిన్న సహవాసాలను ఏర్పరచాలని దేవుడెందుకు కోరుతున్నాడో చర్చించండి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం రూపొందించుకొండి.**

ప్రజలను ఒక క్రమంలో చిన్నచిన్న గుంపులుగా ఏర్పాటుచేసి అన్ని కార్యాలను పద్ధతిగా నిర్వహించమని ఇత్రో మోషేకు ఎలా చెప్పాడో వివరించండి లేదా నాటికగా ప్రదర్శించండి. నాయకులకుండే నాలుగు ప్రధాన బాధ్యతలు వివరించండి. (దర్శనం, స్థిరత్వం లేదా దృఢత్వం, సమగ్రత, మరియు దయ)

తమ అవసరతలను తాము తీర్చుకోగల ఒక చిన్న సహవాసం నుండి తాము పొందిన సహాయాన్ని గూర్చి విశ్వాసులు “నివేదికలు” సమర్పించాలి.

పిల్లలు సిద్ధపర్చుకొన్న నాటికను మరియు ఇతర అంశాలను ప్రదర్శించాలి. దేవుని సేవలో “ప్రారంభకుల” మరియు “నిర్వాహకుల” ప్రాముఖ్యతను మరియు అవసరాన్ని వివరించండి. 1 పేతురు 5:2-3 నుండి కాపరులకు దేవుడు నిర్దేశించిన నియమాలను అందరు కలిసి కంఠస్థం చేయండి వివిధ ప్రణాళికలను తయారు చేసుకొని ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

**ప్రభురాత్రి భోజనం** ఆచరించక ముందు యేసు 5000 మందికి ఏ విధంగా ఆహారం పెట్టాడో వివరించండి (లూకా 9:12–17) వారు యాభై మంది చొప్పున చిన్నచిన్న గుంపులుగా విడిపోయి వరుసగా కూర్చున్నారు. ప్రతి ఒక్కరికి ఆహారం అందేలా చూడడానికి యేసు ఆ విధంగా ఏర్పాటు చేశాడు. మనం కూడా చిన్నచిన్న గుంపులుగా ఏర్పడి ప్రభురాత్రి భోజనం ఆచరించవచ్చు తద్వారా విశ్వాసులందరు యేసు శరీరంలోనూ రక్తంలోనూ పాలుపొందవచ్చు (1కొరింథీ. 10:16–17).

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net